



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
సెప్టెంబరు 22, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## సీఎం బామ్మర్దికి అమృతం!

సీఎం బంధువుకు రూ.1000 కోట్ల పనులు

అమృత్ టెండర్లలో భారీ అవినీతి.. అర్హత లేకున్నా 8,888 కోట్ల పనులు

బీజేపీ–కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం.. టెండర్లపై విచారణ జరిపించాలి

2లో

ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం కింద సీఎం రేవంత్ పదవి కోల్పోవడం పక్కా

కుంభకోణాలను ఒక్కొక్కటిగా బయటపెడతాం: మాజీ మంత్రి కేటీఆర్

## జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

రాష్ట్రాల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శ

విపత్కర సమయంలో ఏచూరి లేకపోవడం తీరనిలోటని వ్యాఖ్య

నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప నేత అన్న సీఎం

కండువాలు మార్చే కాలంలో సిద్ధాంతం కోసం నిలబడిన నేత ఏచూరి: కేటీఆర్

హైదరాబాద్: జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలనే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా జమిలి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం నిర్ణ యించడం దారుణమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పోరాడాల్సిన అవసరం ఉత్పన్నమైందని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సీపీఎం రాష్ట్ర శాఖ నిర్వహించిన సీతారాం ఏచూ రి సంస్మరణ సభలో సీఎం రేవంత్ పాల్గొని మా ట్లాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన





2లో

## వాయుసేన చీఫ్‌గా అమర్‌ప్రీత్‌సింగ్



4లో

## 76 వేలకు పుత్తడి

ఒకేరోజు
రూ.800 పెరిగిన తులం



2లో

## బర్కత్‌పుర పీఎఫ్ ఆఫీసుకు కేంద్రమంత్రి



2లో

## ఢిల్లీ సీఎం పీఠంపై ఆతిశీ

ఆమెతో ప్రమాణం చేయించిన ఎల్జీ వీకే సక్సేనా..
ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిపిన్న వయస్కురాలు ఆమే
ఢిల్లీకి 3వ మహిళా సీఎం.. దేశంలో 17వ మహిళా సీఎం
ప్రమాణం తర్వాత కేజ్రీవాల్‌కు ఆతిశీ పాదాభివందనం




2లో

## గౌడు ఐక్యతకై ముందుకు సాగండి

తెలంగాణ గౌడ సంఘం నాయకుల పిలుపు

::: పల్లె లక్ష్మణరావు గౌడ్- బద్దం ధనుంజయ్ గౌడ్ ప్రకటన

# చరిత్రహీనుల్లా మిగిలిపోయేలా శిక్షిస్తాం



2లో

లడ్డూ అపవిత్రంపై చంద్రబాబు హెచ్చరిక

తదుపరి చర్యలపై అందరితోనూ చర్చిస్తున్నాం

తిరుమల ప్రక్షాళనతోనే పాపం బయటపడింది

బాబాయిని చంపి చెప్పిన అబద్ధాలే చెబుతున్నారు

తిరుమల లడ్డూకు వందల ఏళ్ల ప్రాశస్త్యం

గత ఐదేళ్లలో దాన్నంతా నాశనం చేశారు

లడ్డూలో వాడే నెయ్యికీ రివర్స్ టెండర్లు ఏమిటి?

తిరుమల కొండపై అసలు ల్యాబే లేదు..

జగన్ వెళ్లి కూర్చుని పరీక్షలు చేశారా?: సీఎం

## ఏడుకొండలవాడా.. క్షమించు

గత పాలకుల వికృత పోకడలతో తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం

జంతు అవశేషాలతో మలినమైంది

ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మేవారంతా ప్రాయశ్చిత్తం చేసుకోవాలి

నేటినుంచి ప్రాయశ్చిత్త దీక్ష చేపడతా 11 రోజుల పాటు దీక్షలోనే ఉంటా

తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకుంటా.. కల్తీ నెయ్యిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్



2లో



2లో

## లోకాయుక్త ఎదుట యడియూరప్ప హాజరు

# సంస్థాన్ లో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిస్తామన్న కుల సంఘాల నాయకులు

- రాజకీయాలకు అతీతంగా కుల సంఘాల ఆధ్వర్యంలో బొడ్రాయి పండుగకు శ్రీకారం చుడతామన్న కుల సంఘాలు
- బొడ్రాయి పండుగ నిర్వహణ కోసం కలిసి నడుస్తామన్న కుల సంఘాల నాయకులు

వార్త మిర్రర్ ప్రతినిధి- గోల్లూరి గణేష్ సాగర్ : సమస్తాన్ నారాయణపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా బొడ్రాయి పండుగను నిర్వహించకపోవడంపై గ్రామంలోని పలుకుల సంఘాల నాయకులు వార్త మిర్రర్ దినపత్రికతో వారి స్పందనను తెలిపారు. గత ప్రజా ప్రతినిధుల గ్రామ బొడ్రాయి పండుగపై దృష్టి సారి చేయలేకపోవడం, ఇతర కారణాలతో గ్రామంలోని కుల సంఘ నాయకులు వారి మనసులోని మాటను వార్త మిర్రర్ తో తెలిపారు



నారాయణపురం గ్రామంలో దేశిడి ప్రభావతి సర్పంచ్ గా ఉన్నప్పుడు మన గ్రామ బొడ్రాయిని పైకి లేపి నిర్మాణం చేసి గ్రామంలో బొడ్రాయి పండుగ జరుపుకోవాలని తెలిపిన సరైన ప్రచారం లేకనో మరేదో కారణం కావచ్చు నాడు ప్రజలు బొడ్రాయి పండుగను జరుపుకోలేదు. ఆ తర్వాత వచ్చిన సర్పంచులు కూడా బొడ్రాయి పండుగ పైన దృష్టి పెట్టలేదు. బొడ్రాయి పండుగ గ్రామంలో ఘనంగా జరిపితే ఊరికి మంచిదని తెలిసి కూడా బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిద్దామని ఏ నాయకులు ముందుకు రాకపోవడం అర్థం కావడం లేదు అన్నారు. గ్రామానికి మంచి జరగాలనుకున్నప్పుడు గ్రామంలో అంతా ఏకమై బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని నా ఉద్దేశం అన్నారు

**నారాయణపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్**



నారాయణపురం గ్రామంలో బొడ్రాయి నడిరోడ్డులో ఉండడం హైటు లేకపోవడం గ్రామంలో ఎవరైనా చనిపోతే ఆ రోడ్డున వెళు న్నప్పుడు వాళ్లు చెల్లి బొంగులు కూడా బొడ్రాయిలో పడుతున్నాయని, అపవిత్రంగా అది గ్రామానికి అంత మంచిది కాదని నా ఉద్దేశం నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ఉండడం వలన వాహనాలకు కానివ్వండి బోనాల సమయంలో కూడా బొడ్రాయి దగ్గర భక్తులకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పెద్దలు కుల సంఘాల నాయకులు మాట్లాడుకొని కొత్త ప్రాంతంలో నూతనంగా బొడ్రాయిని నెలకొల్పి బొడ్రాయి పండుగను గ్రామంలో ఘనంగా నిర్వహించవచ్చు అన్నారు. వర్షాలు పడి గ్రామంలో చెరువులు కుంటలు నుండి వ్యవసాయం మంచిగా జరగాలని.గ్రామంలో బోనాల పండుగను నిర్వహించడానికి మా గౌడ సంఘం మేము మద్దతు తెలుపుతామని అన్నారు

**- నారాయణపూర్ గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్**



తెలంగాణ లోని గ్రామాలలో బొడ్రాయి పండుగను నిర్వహించడం అన్నది ఆనవాయితీగా వస్తుంది. మన గ్రామంలో కూడా బొడ్రాయి పండుగను నిర్వహించేందుకు అన్ని కుల సంఘాల నాయకులు ముందుకు రావాలి గ్రామంలోని పెద్దలను కలుపుకొని ఒక సమావేశాన్ని ఏర్పరచుకొని బొడ్రాయి పండుగను నిర్వహిస్తే మంచిదని అన్నారు గ్రామంలో వర్షాలు కురవక వ్యవసాయం బాగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు ఓ మంచి కార్యాన్ని గ్రామం కోసం నిర్వహిస్తే తప్పులేదని నా ఉద్దేశం

**- నారాయణపురం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శికిలమెట్ల ప్రభాకర్**



నారా యణపురం గ్రామంలో బొడ్రాయి పండుగను నిర్వహించడం చాలా మంచిది, వర్షాలు పడి వ్యవసాయం బాగుంటే గ్రామ రైతులు బాగుంటారని, గ్రామానికి కరువు రావద్దని మన గ్రామ దేవతలను మొక్కోవడం తో గ్రామానికి మంచి జరుగుతుందని అన్నారు. గ్రామమంతా ఒక్కటై బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిస్తే ఊరికి మంచి జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు కమిటీగా ఏర్పడి బొడ్రాయి పండుగ నిర్ణయం తీసుకోవాలని తెలిపారు

**నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ**



నారాయణపురం గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించకపోవడం మన ప్రజా ప్రతినిధులు దృష్టి సారించకపోవడం వల్లనే నిర్వహించుకోలేకపోయాం మన జిల్లాలో ప్రతి గ్రామంలో కూడా బొడ్రాయి పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మనం కూడా రాజకీయాలకు అతీతంగా ఒక కుల సంఘానికి నలుగురు సభ్యులను ఎంచుకొని కమిటీగా ఏర్పడి గ్రామంలో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని నా ఉద్దేశమని అన్నారు, బొడ్రాయి పండుగ జరపకపోవడం వల్లనే వర్షాలు లేక కరువు ఏర్పడుతుందని ప్రజలు భావిస్తున్నారు, ఊరికి కీడు అని కూడా అంటున్నారు, గ్రామ ప్రజల్లో భయాన్ని ప్రారదోలాలంటే గ్రామ పెద్దలు కుల సంఘాల నాయకులు సమిష్టితో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని అన్నారు

**- నారాయణపురం రజక వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్‌బాబు**



గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించడం చాలా మంచిదన్నారు ,బొడ్రాయి పండుగ నిర్వహించాలని మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి ఎంపిటిసి గా నేను గ్రామ పెద్దలతో సమావేశాలను ఏర్పాటు చేశాము కుల పెద్దలతో మాట్లాడాము కానీ అప్పటి పరిస్థితులు అనుకూలించక బొడ్రాయి పండుగను జరపలేదని తెలిపారు. గ్రామంలోని కుల సంఘాల నాయకులు ఒక్కటై గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించేందుకు నేను ఎప్పుడైనా ముందు వరుసలో ఉంటానని తెలిపారు, గ్రామానికి మంచి జరగాలని మన గ్రామ దేవతలకు మొక్కుకొని గ్రామ ప్రజలంతా ఐక్యతతో గ్రామ పండుగగా బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని తెలిపారు

**నారాయణపురం యాదవ సంఘం అధ్యక్షులు (మాజీ ఎంపీటీసీ) బచ్చన గోని గాలయ్య**



గ్రామంలో బొడ్రాయి పండుగను ముమ్మాటికి నిర్వహించాల్సిందే చౌరస్తా లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం సమయంలోనే ఆలయ నిర్మాణం తో పాటు బొడ్రాయిని నూతనంగా నిర్మించి.గ్రామంలోనే పెద్దగా పండుగలా బొడ్రాయి పండుగ నిర్వహించాలని నాడు చాలామంది గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు తెలిపినప్పటికీ ఆరోజు ఏదో కారణాల చేత జరపలేదని. ఇప్పటికీ గ్రామంలో బొడ్రాయి పండుగను ప్రజలు మర్చిపోయా పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. మన గ్రామం క్షేమం కోసం.! వ్యవసాయం కోసం.! గ్రామ ప్రజలంతా ఒక్కటై బొడ్రాయి పండుగను నిర్వహించడానికి అన్ని కులాలు ముందుకొచ్చి బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలని నా ఉద్దేశం అని అన్నారు

**- నారాయణపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నిమ్మల నగేష్**



బొడ్రాయి పండుగలు ప్రతి గ్రామ గ్రామాన ఐక్యమత్యంతో కలిసి ఘనంగా నిర్వహించుకుంటారు నారాయణపురం లో మాత్రం బొడ్రాయి పండుగ ఊసే ఎత్తడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లుతుంటే మన గ్రామ చెరువులో చుక్క నీరు లేక పాయె మన గ్రామ చెరువుతో గంగపుత్రులకు జీవన ఉపాధి లేకుండా పోయింది ఊరికి మంచి జరగాలని ప్రతి ఊర్లో బొడ్రాయి పండుగను నిర్వహిస్తుంటే మన గ్రామం మాత్రం కుల సంఘాల నాయకులు కలవకపోవడం నాయకులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే గ్రామ ప్రజలు బొడ్రాయి పండుగకు దూరమయ్యారు అన్నారు.ఇకనైనా అన్ని కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు కలిసి గ్రామంలో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించేలా ప్రయత్నించాలని తెలిపారు

**నారాయణపురం గంగపుత్ర సంఘం అధ్యక్షులు చేర్కా వెంకటేష్**





# గౌడు ఐక్యతకై ముందుకు సాగండి తెలంగాణ గౌడ సంఘం నాయకుల పిలుపు

## పల్లె లక్ష్మణరావు గౌడ్ బద్దం ధనుంజయ్ గౌడ్ ప్రకటన

ఖమ్మం వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21 : తెలంగాణ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ అధ్యక్షతన ఎన్.ఎస్.పి రోడ్డు నిర్మల హృదయ స్కూల్ పక్కన రెసిడెన్సియల్లో జరిగిన సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు పల్లె లక్ష్మణరావు గౌడ్ ,బద్దం ధనుంజయ్ గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ గౌడ సంఘం పోరాటంలో భాగంగా, ఖమ్మం జిల్లాలో 30 గుంటల భూమిని గౌడ సంఘానికి ప్రభుత్వం కేటాయించిందని, ఈ స్థలాన్ని పర్యవేక్షించిన. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, స్థలాన్ని పరిశీలించి ఇట్టి స్థలంలో తెలంగాణ గౌడ సంఘం, తెలంగాణ గౌడ హాస్టల్ నిర్మాణం చేపడతామని తెలిపారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గౌడ సంఘం నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పల్లె లక్ష్మణరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ,మాట్లాడుతూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ గౌడ సంఘాలని, గౌడ హాస్టల్ లని నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలను గౌడ సామాజిక వర్గానికి అందాల్సిన ప్రతి హక్కులను వచ్చే వరకు పోరాడుతామని తెలిపారు. గౌడ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించేలా కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం మహిళ అధ్యక్షురాలు అనురాధ గౌడ్, గౌడ సంఘం కార్యదర్శి కళ్యాణ్ గౌడ్, ఖమ్మం గౌడ సంఘం నాయకులు డాక్టర్ నరసయ్య చింతలపాడు వెంకటేశ్వరరావు గౌడ సంఘం కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్వశక్తి చీరలతో నేతన్నకు భరోసా

ప్రభుత్వం విడుదల చేసింది. అనంతరం విద్యార్థుల యూనిఫాం ఉత్పత్తి ఆర్డర్లతో మళ్లీ మగ్గం చప్పుళ్లు మొదలయ్యాయి. టెక్స్‌టైల్ పార్కుకు అదనంగా 49.94 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వగా.. పూర్తయ్యే దశలో ఉన్నాయి.

**విద్యుత్ సమస్య పరిష్కారమయ్యేనా?**

ప్రభుత్వ ఆర్డర్లతో కోలుకుంటున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను విద్యుత్ రాయితీ సమస్య వెంటాడుతూనే ఉంది. 2001లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 50శాతం విద్యుత్ రాయితీని ప్రకటించింది. అప్పటి నుంచి రాయితీ కొనసాగుతోంది. కేటగిరీ–4 కింద యూనిట్‌కు రూ.4 ఉండగా... ఇందులో ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుంది. 10 హెచ్‌పీ విద్యుత్ వినియోగించుకునే వారికే ఇది వర్తింజేస్తున్నారు. ఆపైన సామర్థ్యంతో కొనసాగే మరమగ్గాల కారా?నాలు యూనిట్‌కు రూ.7.80 చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఈ సమస్యకు పరిష్కారం లభిస్తే ఉపయోగకరంగా ఉంటుందని వస్త్ర పరిశ్రమ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చరిత్రహీనుల్లా మిగిలిపోయేలా శిక్షిస్తాం

జగన్ చేసిన ఆరోపణను ఆయన తిరస్కరించారు. "ఇందులో దృష్టి మళ్లించడం ఏముంది? మా ప్రభుత్వం రాగానే తిరుమలకు ఈవోగా శ్యామలరావును వేశాం. తిరుమలను ప్రక్షాళన చేయాలని చెప్పాం. ఆయన నాకు ప్రతి రోజూ ఏం చేస్తున్నారో చెప్పరు. మేం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అన్నీ సరిచేసుకొంటూ వెళ్లారు. నాణ్యతను పరీక్షించి కొన్ని కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. నిపుణుల కమిటీ వేసి వారి సలహాలు తీసుకొన్నారు. మంచి నెయ్యి కోసం మళ్లీ టెండర్లు పిలిచి నందినీ నెయ్యిని ఎంపిక చేశారు. ప్రక్షాళన చేశారు. కానీ అవన్నీ బయటకు చెప్పలేదు. ఆ రోజు ఎన్డీయే సమావేశంలో అనుకోకుండా ఈ విషయాలు నా నోటి నుంచి వచ్చాయి. దేముడే చెప్పించాడేమో' అని చంద్రబాబు అన్నారు. జగన్ హయాంలో జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని వ్యాఖ్యానించారు. "రామతీర్థంలో రాముడి తల తీస్తే పట్టించుకొన్న దిక్కు లేదు. తిరుమలను అపవిత్రం చేస్తున్నారని ఎంతోకాలంగా భక్తులు అంటున్నా పట్టించుకోలేదు. ఇప్పుడవన్నీ బయటకు వచ్చినా పశ్చాత్తాపం లేదు. ఎదురు దాడితో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మాఫియా డాన్ ఎస్కోబార్‌తో పోల్చాను" అని అన్నారు.

**జగన్ ఇంటి దగ్గర తిరుమల సెట్టింగా?**

నెయ్యి నాణ్యతను ప్రతి రోజూ మూడుసార్లు పరీక్ష చేస్తున్నారన్న జగన్ వాదనను చంద్రబాబు ఎద్దేవా చేశారు. "తిరుమలలో అసలు ల్యాబ్ లేదు. మరి పరీక్షలు ఎలా చేస్తారు? జగన్ వెళ్లి చేశాడా? వైవీ సుబ్బారెడ్డి వందసార్లు మాల వేసుకొన్నారట! బ్రహ్మోత్సవాల సంప్రదాయాలు ఆయన ఏనాడైనా పాటించారా? జగన్ ఇంటి దగ్గర తిరుమల సెట్టింగ్ వేయించడం ఏం పద్ధతి? ప్రతి ఆలయానికి కొన్ని సంప్రదాయాలు ఉంటాయి. కేరళలో గురువాయూర్ ఆలయం లోపలికి వెళ్లాలంటే చొక్కా తీసి వెళ్లాలి. అది అక్కడ పద్ధతి. తిరుమలలో స్వామివారిని అన్య మతస్థులు దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇచ్చి వెళ్లాలి. దానిని పాటించారా? ఆలయ సంప్రదాయాలను గౌరవించే బాధ్యత వీరికి లేదా? మనోభావాలను పట్టించుకోరా? గతంలో అనేక మంది పాలకులు వచ్చినా ఎవరూ స్వామివారి విషయంలో లాలూచీ పడలేదు. వీళ్లు వచ్చి విచ్చలవిడిగా చేశారు. పవిత్ర క్షేత్రం విషయంలో ఒళ్లు దగ్గర పెట్టుకొని వ్యవహరించాలన్న జ్ఞానం లేకుండా వ్యవహరించారు" అని ఆయన అన్నారు. తిరుమలలో సంప్రోక్షణ ఎలా చేయాలన్నదానిపై జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ నిపుణులు అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకొంటామని ఆయన తెలిపారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన సాయం అందుతున్న తీరుపై శనివారం మరోసారి సమీక్ష చేస్తున్నామని, త్వరగా అందడానికి చర్యలు తీసుకొంటామని చంద్రబాబు తెలిపారు.

# ఏడుకొండలవాడా.. క్షమించు

క్షణం నుంచి నా మనసు కలత చెందింది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నా దృష్టికి ఈ అంశం రాకపోవడం బాధించింది. బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతిఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందే. అందులో భాగంగా నేను 'ప్రాయశ్చిత్త దీక్ష' చేయాలని సంకల్పించాను. ఈ నెల 22వ తేదీ ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతా. 11 రోజుల పాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటా. దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటా భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇలాంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే టీటీడీ బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోడం. కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. ధర్మాన్ని పునరుద్ధరించే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః' అంటూ పవన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# నా వ్యాఖ్యలపై దుష్ప్రచారం

## అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై రాహుల్ స్పందన

న్యూఢిల్లీ/జమ్ము–బెంగళూరు, సెప్టెంబరు 21: అమెరికా పర్యటనలో సిక్కులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికాలో తాను చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తుందని, తన నోరు మూయించాలని అనుకుంటోందని శనివారం ఎక్స్ పోస్టులో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతి సిక్కు, ప్రతి భారతీయుడూ.. నిర్భయంగా తన మతాన్ని ఆచరించే దేశం భారత్ కాకూడదా? నిజం వైపు నిలబడ లేని బీజేపీ.. నా నోరు మూయించాలని అనుకుంటోంది. అమెరికాలో నేను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దేశ, విదేశాల్లోని సిక్కు సోదరసోదరీమణులను నేను ఒక్కటే అడగాలనుకుంటున్నా. నేను చేసిన వ్యాఖ్యల్లో ఏమైనా తప్పు ఉందా?' అని రాహుల్ గాంధీ తన పోస్టులో అడిగారు. మరోవైపు, రాహుల్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పలు సిక్కు సంఘాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. కాగా, రాహుల్‌గాంధీపై కర్ణాటక బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బెంగళూరు హైగ్రౌండ్స్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. విదేశాలలో భారత్ పరువును మంటగలిపేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని, ప్రధాని మోదీ పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే అంశంపై బీజాపూర్, బెళగావి, బాగల్కోటెలలోనూ రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వాయుసేన చీఫ్‌గా అమర్ ప్రీత్ సింగ్



న్యూఢిల్లీ: వాయుసేనలో అపార అనుభవం, వ్యూహకర్తగా గుర్తింపు అందుకున్న ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్ భారత్ వాయుసేన తదుపరి చీఫ్‌గా నియమితులయ్యారు. వాయుసేన ప్రస్తుత అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి ఈ నెల 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ఈ మేరకు శనివారం రక్షణశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అమర్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం 'ఇండియన్ ఎయిర్‌ఫోర్స్' వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఉన్నారు. 1964 అక్టోబర్ 27న జన్మించిన ఆయన భారత వాయుసేనలో యుద్ధ విమానాల పైలట్‌గా 1984లో కెరీర్ ఆరంభించారు. గత 40ఏండ్లుగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారు.



## వనస్థలిపురం, రైతు బజార్ చౌరస్తాలోని డబల్ బెడ్ రూమ్ ల పరిశీలన కోసం వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నేత ఉమేష్ గౌడ్

ఎల్బీనగర్ 21 సెప్టెంబర్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో గల డబుల్ బెడ్రూం ఇళ్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరిశీలించారు. గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా ఎల్బీనగర్ ప్రాంతానికి అభివృద్ధి పనుల పరిశీలన కోసం వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సాహెబ్ నగర్ ఆంజనేయస్వామి టెంపుల్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉమేష్ గౌడ్ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున తొలితరం, మలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు,సంఘసంస్కర్త ,తెలంగాణ బాపూజీ, నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి తెలంగాణ విమోచననికి కృషిచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు కార్యవర్గం మరియు సభ్యులు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిరిపురం శ్రీహరి, ఉపాధ్యక్షులు పోతు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శులు అనుమల్ల మల్లేశం, నామని సుమన్, సభ్యులు నామని శేఖర్, వేముల సతీష్, మిట్టపల్లి రవీందర్, సిరిపురపు ఆనందం తదితరులు పాల్గొన్నారు.రాయికల్ పట్టణంలో తెలంగాణ విమోచననికి కృషిచేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి సంఘ నాయకులు సభ్యులు మరియు కౌన్సిలర్లు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇటిక్యాల లో రాయికల్ మండలం ఇటిక్యాల లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పెల్లి బస్సులో చెట్లపెల్లి రజిత అనే మహిళ 25,500 రూపాయలు పోగొట్టుకుంది. అట్టి డబ్బులు టీజీ ఆర్టీసి బస్సు డ్యూటీ కండక్టర్ మరియు డ్యూటీ డ్రైవర్ ఆర్ రాజారెడ్డి,అంజిలకు దొరకగా నిజాయితీతో వ్యవహరించి డబ్బులు పోగొట్టుకున్న మహిళకు తిరిగి ఆమె డబ్బులు ఆమెకు అందించారు నిజాయితీ చాటుకొని డబ్బులు ఇచ్చిన ఆర్టీసీ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.



## ఆదివాసీ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ గణేష్ కు తెలంగాణ ఆదివాసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్రం రవీందర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిఫాబాద్ జిల్లా జైనూరులో ఆదివాసీ మహిళపై జరిగిన లైంగిక దాడికి పాల్పడిన నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించామని తెలిపారు బాధిత కుటుంబానికి 50 లక్షలు తో పాటు అర్హులైన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కురిసెంగా ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21:- (వార్త మిర్రర్) స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి, మలి ఉద్యమకారులు, మాజీ మంత్రి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం లక్ష్మణ్ బాపూజీ తన జీవితం అంకితం చేశారని, పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా అనుక్షనం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మహానేత అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేద ప్రజలకు అనేక సేవలందించి, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ జీవితాశయాన్ని ప్రతిఒక్కరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మిర్యాలగూడ పట్టణ పద్మశాలి స్టీరింగ్ కమిటీ, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు బాపూజీకి ఘన నివాళులర్పించారు. చిలుకూరి బాలకృష్ణ, స్థానిక కౌన్సిలర్ చిలుకూరు శ్యామ్ రమాదేవి, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు భావండ్ల పాండు, కో కన్వీనర్ రాపోలు వెంకటేశ్వర్లు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు జిల్లా రాంబాబు, కార్యదర్శి రామప్రసాద్, విగ్రహ కమిటీ కన్వీనర్ కేమ వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్, డాక్టర్ మిరియాల కృష్ణయ్య, ఎర్ర మాద రాములు,



పిల్లలమర్రి రమేష్, రాపోలు భాస్కర్, స్టీరింగ్ కమిటీ మాజీ కన్వీనర్ చెరుపల్లి చంద్రమౌళి, రావిరాల నాగేందర్, రాపోలు భాస్కర్, శ్రీనివాస్, చిలుకూరి శ్రీనివాస్, జిల్లా బిక్షం, కోడి లక్ష్మయ్య పట్టణ ప్రముఖులు బీసీ నాయకులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని జాయింట్ కలెక్టర్కు వినతి

మిర్యాలగూడ సెప్టెంబర్ 21:- (వార్త మిర్రర్) తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ తో పాటు జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటికీ బిజెపి పట్టణ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైయున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారికి ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వుతో పాటుగా కల్తీ నెయ్యిని వినియోగించారన్న వస్తున్న కథనాలను శ్రీవారి భక్తకోటి ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలచి వేసిందన్నారు.లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచమన్నారు. అదే ఒకవేళ నిజమైతే హిందూ ధర్మంపై భారీగా కుట్ర జరుగుతుందని అనుమానిస్తున్నామన్నారు. లడ్డు ప్రాముఖ్యతను తగ్గించడానికి టీటీడీపై కోట్లాదిమంది భక్తులకున్న విశ్వాసాన్ని సడలించేందుకు భారీగా కుట్ర జరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఉన్నత స్థాయి వ్యక్తుల పాత్ర లేనిదే ఇంత నీచమైన పనిని నిరాటంకంగా ఏళ్ల తరపున కొనసాగించే వీలు లేదన్నారు. స్థాయి వ్యక్తుల పేర్లు నిర్ధారించడంలో ఇతర రాష్ట్రాల్లో విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో సిబిఐతో సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాల్సిందిగా బిజెపి మిర్యాలగూడ పట్టణ శాఖ తరపున



కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టీ.హనుమంత్ రెడ్డి, జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, వనం మదన్ మోహన్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, కొండేటి శేఖర్, అజయ్, యువ మోర్చా రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ చిల్లంచర్ల అభి, మేడి నవీన్, అశోక్, మనిలాల్, బొట్టు సోములు, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కంచుకొమ్మల వేణు, పోరెడ్డి శ్రీనివాస్రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరాజు శివ, పెద్దబోయిన వెంకటరమణ పాల్గొన్నారు.



## జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.. రాయికల్ మండలం లోని అల్లిపూర్ పల్లె దవాఖానను శనివారం పరిశీలించి రికార్డులు, మందులు తనిఖీ చేశారు.. రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్, బుడగ జంగాల కాలనీ లో జ్వరాల నియంత్రణ చర్యలపై సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.. రాయికల్, జగిత్యాల ఆసుపత్రిలో జ్వరాలకు ప్రత్యేక పడకలు ఏర్పాటు చేశామన్నారు.. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి సూచనలు ఇస్తారని సూచించారు.. ఈ కార్యక్రమంలో హెచ్ఈ సత్యనారాయణ, హెచ్ఈవో సాగర్ రావు , సూపర్వైజర్లు శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య తదితరులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు తీరని మార్చొద్దు:బిల్డే రమేష్ గుప్తా



కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్21:తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యదా విధంగా కొనసాగించాలని మనమంతా డిమాండ్ చేసినప్పటికీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడాన్ని మన రాష్ట్రంలో గాక ఇతర రాష్ట్రాలలో ఉన్నా యావత్ ఆర్యవైశ్యులతో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నామని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బిల్దే రమేష్ గుప్తా అన్నారు.పేరు మార్పు అంశాన్ని వ్యతిరేకిస్తూ పట్టణ,మండలంలో నిరసన కార్యక్రమాలు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ మండల మహాసభ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సోమవారం అందుబాటులో ఉన్న స్థానిక శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు,మండల తాసిల్దార్లకు వినతి పత్రం.అలాగే సోమవారం ఉదయం 10.30 గంటలకి మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్ నందు కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతున్నదని జిల్లాలో ఉన్న ఆర్యవైశ్య ప్రముఖులందరూ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించాలని ఆయన కోరారు.



## బెల్టు, టై లు విరాళం ఇచ్చిన మాజీ చైర్మన్.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలోనీ ప్రైమరీ స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థులకు విద్యా కమిటీ మాజీ చైర్మన్ చిరుత విజయ్ శనివారం రోజున ప్రైమర్ స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థుల అందరికీ టై,బెల్టులను విరాళంగా అందజేశాడు. ఈ సందర్భంగా చిరుత విజయ్ ని స్కూల్లోని ఉపాధ్యాయులు శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కటుకం సురేందర్, హై స్కూల్ హెడ్మాస్టర్ అందే రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు సుజాత, ఉస్మాన్, సుధాకర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## స్వచ్ఛత మనందరి బాధ్యత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, శనివారం రోజు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... స్వచ్ఛత మనందరి బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలచే స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, మెప్మా సిఓ శరణ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, పొన్నం రమేష్, పీఈటి పారిపెల్లి గంగాధర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాలకు ప్యాకేజీ పేరుతో వేధింపులు

### కుషాయిగూడ శాంతి వనంలో అశాంతి

### తాగుబోతుల అడ్డగా శాంతివనం

### చాలీచాలని కట్టెలతో దహన సంస్కారాలు

### అంత్యక్రియలకు 30 వేలు ఇవ్వాల్సిందే

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్21:కుషాయిగూడ స్మశాన వాటికలో అంతిమ సంస్కారాలకు అన్నీ కష్టాలు, సమస్యలు ఉన్నాయని చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి,జోనల్ కమిషనర్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.కుషాయిగూడ స్మశాన వాటిక శాంతి వనం లో మనిషి చస్తే దహన సంస్కారాలకు ప్యాకేజీల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు.కుషాయిగూడ శాంతి వనంలో చావును కూడా శాంతిగా చేయలేకపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుషాయిగూడ స్మశాన వాటిక పేరు శాంతివనమైనప్పటికీ మొత్తం అశాంతికి నిలయంగా మారిపోయింది. కుషాయిగూడ స్మశాన వాటిక తాగుబోతులకు అడ్డాగా మారిపోయింది.ఎవరైనా చనిపోతే అంతిమ దహన సంస్కారాలు చేయాలంటే స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట దోచుకుంటారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి ఒక్కో చావుకు రూ 25 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాలీ చాలని కట్టేలతో అంతిమ దహన సంస్కారాలు చేస్తున్నారని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.ఈ మేరకు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.



## మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 21.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కోరుట్లలోని 15వ వార్డు సినారే భవన్ హాజీపురాలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ ఆడెపు కమల మధు ప్రారంభించారు. ఈ శిభిరంలో 300 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రిపగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్,ముజ్జు, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక యజ్ఞంలా చేపట్టాలి.

కల్వకుర్తి సెప్టెంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ అధ్యక్షతన సభ్యత్వ కార్యక్రమం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలతో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.తను మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాలలో బూతుస్థాయి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ బలోపేతం చేస్తూ రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాఘవేందర్ గౌడ్,కృష్ణ గౌడ్, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, నరసింహ,సురేందర్ గౌడ్, రామచంద్రారెడ్డి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## ఇందిరా పార్క్ దగ్గర జరిగే సామూహిక నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన

### ఆర్టీసీ కార్మిక నాయకులు నేతికార్ శ్రీనివాస్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 21

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 21 ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర జరిగే సామూహిక నిరాహార దీక్ష కు మద్దతు తెలిపిన ఆర్టీసీ కార్మిక నాయకులు నెతికర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేయాలన్నారు వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాల న్నారు. 2013 ఆర్ పి ఎస్ బాండు బకాయిలను మిగతా కార్మికులకు వెంటనే చెల్లించాలన్నారు.2021 వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని తెలిపారు ఆర్టీసీ కార్మిక నాయకులు నేతికర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్ కండక్టర్లు డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుకా మధుసూదన్ రెడ్డి

### - మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లను కలిసి సన్మానించిన చైర్మన్ చిలుకా మధు సూధన్ రెడ్డి

ఎల్బీనగర్ 21,సెప్టెంబర్

తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు) మార్కెట్ చైర్ పర్సన్ గా నియమించ డానికి కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ని, శనివారం ఉదయం వారి కార్యాలయంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ ,బాస్కర చారి,%ొ%మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి,,మచ్చేందర్ రెడ్డి,,రఘుపతి రెడ్డి,%ొ%గణేష్ నాయక్,%ొ%నరసింహ, బండి మధుసూదన్ రావు, %ొ%నవరాజ,గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం ను కూడ అభినందించారు.ఈ సందర్భంగా మార్కెట్ పాలకవర్గాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్ అండ్ బి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు.

## పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

### దేవరకొండఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్



దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి గర్ల్స్ కమిటీ వేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడగ వెంకటేష్తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల పైగా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులకు టిసి,మెమో, కండక్టు తీసుకునే సమయంలో కళాశాల యజమాన్యం నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యశాఖ మంత్రిని నియమించాలిని సమస్యలపై ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇప్పటికైనా పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అట్టడుగు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందుకే నిలవాలని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, ఇద్దిరాములు,రాకేష్, చరణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి



వార్త మిర్రర్, కల్వకుర్తి 21:విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు .శనివారం కల్వకుర్తి లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సి పాఠశాల, కళాశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ కోర్టు జడ్జి శ్రీదేవి హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని వేచి చూడకుండా తనకున్న పరిధిలో తమను తాము కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థినిలు ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటివి నేర్చుకోవాలని ఆమె సూచించారు. ఏమైనా కళాశాలలో, సామాజికంగా గాని ఏమైనా ఇబ్బందులు గురైనప్పుడు తప్పకుండా తల్లిదండ్రులకు అలాగే టీచర్లకు కూడా తెలియపరచాలన్నారు. మరి ఎక్కువ సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సృష్టికి తీసుకురావాలని సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థినిల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్య హక్కు చట్టం , ఫోక్సో చట్టం, వాక్ స్వాతంత్రం హక్కు, సమానత్వ హక్కు ,స్వాతంత్రపు హక్కు పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనులలో పెట్టుకోకూడదని, అలాగే 18 సంవత్సరాలు పూర్తిగా నిండని బాలికలకు, 21 సంవత్సరాలు పూర్తిగా ని బాలురకు బాల్యవివాహాలు చేయకూడదని ఆమె సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతారని సూచించారు. మహిళలకు విద్యనే ప్రధాన ఆయుధమని ,అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చేంతవరకు అవిశ్రాంత పోరాటం చేయాలని విద్యార్థినిలకు సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని, అందుకు ఉదాహరణ రాష్ట్రంలో సగానికి పైగా మహిళలే జడ్జిలుగా ఉండటం ఇందుకు నిదర్శనం అన్నారు. పాఠశాల , కళాశాలలో వందల మంది విద్యార్థులు ఉన్న మంచి క్రమశిక్షణతో ఉండడం తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. మీరు కూడా చక్కని విద్యను అభ్యసించి డాక్టర్లు, లాయర్ లు ,ఇంజనీర్లు కావాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ తో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు బార్ కౌన్సిల్ అధ్యక్షులు వెంకట్ రమణ మాట్లాడుతూ విద్యార్థినీలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ,అనుకున్న రంగాల్లో ప్రతిభను చాటాలన్నారు. విద్య ద్వారానే పురోగతి సాధ్యమని దీంతో తల్లిదండ్రులకు, ఉన్న ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపర్ ఇండెంట్ ఆనంద్, బార్ మీడియా సెక్రెటరీ రాంగోపాల్ ,న్యాయవాదులు నాగరాజు , శ్రీనివాస్ మల్లేష్ యాదవ్, ఎముక జంగయ్య, పాఠశాల ,కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ , కోర్టు సిబ్బంది కేశవులు , సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల పవిత్రతను కాపాడాలి:ఏబీకే భక్త బృందం

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్21:కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ ఏబికే భక్త బృందం గురు స్వామి వాసిరెడ్డి శివ ప్రసాద్ మాజీ కార్పరెటర్ కొత్త రామారావు ఆధ్వర్యంలో తిరుమల పవిత్రతను కాపాడాలని,తిరుమల లడ్డు ప్రసాదాన్ని కాపాడాలని కోరుతూ కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ నుండి భవాని నగర్ మీదుగా రాధిక సిగ్నల్ నుండి ఈ సి ఐ ఎల్ చౌరస్తా మీదుగా కుషాయిగూడ వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 1000 కొబ్బరికాయలను కొట్టారు.ఈ కార్యక్రమంలో నీరు కొండ సతీష్ బాబు,రఘు ఎన్ పి బోస్,హిందూస్తాన్ శ్రీను,ఎస్ ఆర్ శ్రీను,అశోక్ గౌడ్, జ్ఞానేశ్వర్, బుజ్జి, రామారావు హరినాథ్,ంగస్వామి, గంగాధర్, పుల్లారావు,ఎర్ర పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 21:( వార్త మిర్రర్ )నారాయణపూర్ మండల కేంద్రంలోవేడుకలను లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు చిన్న కొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మన నారాయణపురం గ్రామానికి ఎన్నో సేవలు చేశారు అట్లనే దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారు తొలి దిశ మలిదిశ తెలంగాణ పోరాటానికి తొలి ఉద్యమకారుడు అయ్యాడు 1969లో తెలంగాణ ఉద్యమాన్ని వదిలేస్తే ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్న కానీ ఓ వద్దన్నటువంటి మహా గొప్ప వ్యక్తి పదవుల కంటే తెలంగాణ రాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు వారి యొక్క సేవలను మరువలేవని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళ పేర్లు సూర్య పెల్లి శివాజీ వంగరి రఘు సురపల్లి వెంకటేశం దోర్నాల అంజయ్య మేకని రామకృష్ణ సూరపల్లి జవహర్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూర్య పెల్లి జనార్ధన్ సూర్య పెల్లి మోహన్ విడం వెంకటేశం దోర్నాల బిక్షపతి సంగిశెట్టి లక్ష్మీనారాయణ పగిడిమర్రి విష్ణు చిలుకూరి శ్రీను గంజి వేణు సింగం భాస్కర్ గర్దాస్ రాఘవేంద్ర విడం చిన్న వెంకటేశం పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21:ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంలోని పోతు దేవక్క,మకిలి సుగుణ,గౌరికర్ రేఖ లకు సీఎం సహాయనిధి నుండి చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు మార్గం నర్సారెడ్డి,యస్సి సెల్ అధ్యక్షుడు మేదరి లాజర్, గ్రామా శాఖ అధ్యక్షుడు పుండ్ర సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, దాసరి శంకర్, మండల సహాయ కార్యదర్శి బలగం రాజేష్, పోతు అశోక్, మ్యకల రాజు తదిరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పాదయాత్ర మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21.... కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఎంపీ నిధుల ద్వారా రూ. 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న దూద్ బావి కమ్యూనిటీ హాల్ నిర్మాణాపనులు త్వరలోనే పూర్తి చేయడం జరిగి ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరుగుతుందని సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలసారంగపాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు ఏ సమస్య లేకుండా నిత్యం కిషన్ రెడ్డి నాయకత్వంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కిషన్ రెడ్డి చేపడుతున్నారని మేకల సారంగపాణి అన్నారు. దూద్ బావి పరిసర ప్రాంతాల్లో మంచినీరు సరిగా రావడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా ఉందని వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు మేకల సారంగ పాణి సూచించారు. స్వర్గీయ రామచందర్ ప్రోత్బలంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన సొంత నిధుల నుండి రూ. 27 లక్షల రూపాయలు దూద్ బావి కమ్యూనిటీ హాల్ రెండో ఫ్లోర్ నిర్మించడం జరిగిందని, ఈ పనులు త్వరలోనే పూర్తి చేసి దసరా లోపు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని మేకల సారంగపాణి తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా కిషన్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రజలు బిజెపిలో భాగస్వాములు కావాలని తద్వారా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సింగారపు నరేష్ మాదిగ, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దేవుడు కుమార్, వనమాల శ్రీనివాస్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

.వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండల%శీ%, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామాజిపేటకు చెందిన 15 మంది విద్యార్థిని, విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయినందున వారిని ప్రధానోపాధ్యాయులు అభినందించినారు, వీరు వాలీబాల్, కబడ్డీ ఖో-ఖో మరియు అథ్లెటిక్స్ విభాగాలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరేష్ గంధసిరికి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో డాక్టరేట్

## నరేష్ గంధసిరికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21.... పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి కావాల్సిన జ్ఞానాన్ని అందించే పాఠ్య పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయం సబ్జెక్ట్‌లో కూసుమంచి వాసి గంధసిరి నరేష్ కు ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ని ప్రకటించింది. మధ్యతరగతికి చెందిన గంధసిరి సత్యం–భాగ్యమ్మల కుమారుడైన నరేష్ ఉన్నత చదువుల పై ఉన్న మక్కువతో పీహెచ్‌డీ కోర్సులో చేరారు. సిటీ కాలేజ్ ఉపన్యాసకులు డాక్టర్ చేగోని రవికుమార్ మార్గదర్శకత్వంలో పీహెచ్‌డీ పరిశోధన పూర్తి చేశారు. "ద రోల్ ఆఫ్ యూనివర్సిటీ లైబ్రరీస్ ఇన్ ప్రొవైడింగ్ మెటీరియల్స్ ఫర్ కాంపిటీటీవ్ ఎగ్జామినేషన్స్ టు ద యూసర్స్ ఇన్ తెలంగాణ" అనే అంశంలో నరేష్ పరిశోధన చేశారు. ఆయా విభాగాల నుంచి పరిశోధనకు కావాల్సిన సమాచారాన్ని సేకరించి, అలాగే వివిధ రకాల పుస్తకాలను చదివి, ప్రస్తుత పరిస్థితుల్లో లైబ్రరీ సైన్స్ ప్రాధాన్యతపై నరేష్ పరిశోధన థీసీస్ ను ఉస్మానియా యూనివర్సిటీకీ సమర్పించారు. అనంతరం ఇదే అంశంలో పరిశోధనకు సంబంధించిన సెమినార్లను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నరేష్‌కు ఈ డాక్టరేట్‌ను ప్రకటించింది. తన పరిశోధనకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ముఖ్యంగా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అధ్యాపకులు, గైడ్ డాక్టర్ చేగోని రవికుమార్‌కు ఈ సందర్భంగా నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21... జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, అప్సా, బ్లు ఫౌండేషన్, రైన్ బో హోమ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం లాలాపేట్ లోని వినోబా నగర్ కమ్యూనిటీ హాలు లో జరిగిన శిబిరంలో ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, గైనకాలజీ, జనరల్ ఫిజిషియన్, ఫీజియో థెరపీ వైద్యులు 200 మంది స్థానికులకు బీపీ, షుగర్, బరువు పరీక్షించి, మందులను అందించారు. మంచి ఆరోగ్యానికి పాటించాల్సిన పద్ధతులను చెప్పి, ఆరోగ్య సలహాలను సూచించారు. భారత్ వికాస్ పరిషత్ ద్వారా 135 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, అనీమియా లక్షణాలు ఉన్నవారికి మందులను ఉచితంగా అందజేశారు. 40 మందికి థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో రైన్ బో హోమ్స్ సిబ్బంది కిషోర్, డేనియల్, పార్వతి, అనిత, నీలిమ, దేవమ్మ, అప్సా సంస్థ కోఆర్డినేటర్ మంజుల, మెడికల్ క్యాంప్ కో–ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, వినోబా నగర్ బస్తీ అధ్యక్షుడు స్వామి, పరమేష్, అశోక్, కిరణ్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించిఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబరు 21 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీకి చెందిన వనం యాదగిరి బిఎన్ఆర్ కాలనికి చెందిన వీరామళ్ళ నర్సింహా మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు కౌన్సిలర్ సైదులు,మురళీ, వై ఎస్ కర్ణకర్, శ్రీనివాస్ రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 28న జరిగే లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్



మిర్యాలగూడ , సెప్టెంబర్ 21:– పట్టణంలోని కోర్టు సముదాయంలోని 4 కోర్టులలో ఈ నెల 28న మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ విలేఖరులకు తెలిపారు. కక్షిదారులు సదవకాశాన్ని వినియోగించుకుని తమరి డబ్బు, సమయాన్ని ఆదా చేసుకొని తమరి సివిల్ మరియు క్రిమినల్ కేసులు పరిష్కరించుకొవాల న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులలో ఉన్న వారు అవకాశాన్ని సద్వినియోగ పరుచునుని తదుపరి తీవ్రపరిణామాలనుంచి ఉపశమనం పొందగలన్నారు.




## పారిశ్రామికవాడ లో గణబాబు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాఖపట్నం వార్త మిర్రర్ క్రాంతి నగర్ మరిడిమంబ గుడి దగ్గర ఇది మంచి ప్రభుత్వం, కార్యక్రమంలో గణబాబు పాల్గొన్నారు. మరియు జీవీఎంసీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న, పారిశ్రామికవాడ తెలుగుదేశం నాయకులు జ్యో ఎమ్మార్వో జోనల్ కమిషనర్, అధికారులు టీడీపీ నాయకులు జెర్రిపోతుల నర్సింగరావు, పుక్కల కృష్ణ, మెడికల్ కృష్ణ, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో జలదృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు

**కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి, కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలి**

**దాసు సురేష్ బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**

**భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు, ఉద్యమ, విద్యార్థి సంఘాల నేతలు**



హైదరాబాద్ వార్తా మిర్రర్ ప్రతినిధి....సామాజిక తెలంగాణ సాధనే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి మనమిచ్చే ఘననివాళి అని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. ఈ దిశగా సామాజిక పునరేకీకరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జలదృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ గుప్తా, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ బీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, మాజీ ఎంపీలు రాపోలు ఆనందభాస్కర్, వీహెచ్ హనుమంతరావు, సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీలు ఎల్.రమణ, కోదండరాం, సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీసీ కార్పొరేషన్ సభ్యులు రాపోలు జగన్, బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, డీఎస్పీ అధ్యక్షుడు విశారద్ మహారాజ్, బీసీ నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణ, మాజీ ఐఏఎస్ చిరంజీవి తదితరులు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక తెలంగా సాధనే కొండా లక్ష్మణ్ బాపూజీ ధ్యేయమని, అట్టడుగు వర్గాలకు సైతం తమ రాజ్యాధికారం దక్కినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాకారం అవుతుందని వర్ధంతి సభకు హాజరైన ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం హామీకి అనుగుణంగా కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే రాజకీయ నిర్మాణం జరగాలని, తద్వారా బీసీల సంఘటిత శక్తి పెరిగి అధికారం చేరువ అవుతుందని బాపూజీ భావించేవారని వీహెచ్ హనుమంతరావు పేర్కొన్నారు. అనంతరం బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ తులసి శ్రీమాన్.. ఏడు తీర్మానాలను ప్రవేశపెట్టారు. వర్ధంతి సభకు వచ్చిన వేలాదిమంది చప్పట్లతో ఈ తీర్మానాలను ఆమోదించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా జలదృశ్యం వేదికగా బీసీ రాజ్యాధికార సమితి ఈ క్రింది తీర్మానాలను నిర్ణయించడం జరిగింది1) సామాజిక న్యాయ సాధనకు , కులగణనకు కాంగ్రెస్ కట్టుబడటాన్ని స్వాగతిస్తున్నాం.. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలుపరచాలి ..2)కుల గణన రాజకీయ రిజర్వేషన్లు.. చేనేత ఆత్మహత్యల బాధితులను ఆదుకోవడం కోసం ఒక ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం..3)ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్నంతా తెలంగాణ అభ్యున్నతి కోసం, తెలంగాణ సాధన కోసం బడుగు బలహీన వర్గాల బాగు కోసం ధారపోశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వచ్చిన మొదటి ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో తాత్సారం చేసింది. విగ్రహం ఏర్పాటైన తర్వాత కూడా దాని చుట్టూ సుందరీకరణ పనులను చేయలేకపోయింది. ప్రస్తుత ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మించి, లైటింగ్ సదుపాయంతో గార్డెనింగ్ పనులను వెంటనే చేపట్టాలి. 4 ) ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలి. దాని కోసం ప్రభుత్వం నగరం నడిబొడ్డులో స్థలాన్ని కేటాయించాలి. అక్కడ ఒక వెయ్యి మంది సమావేశం అయ్యే విధంగా సమావేశ మందిరాన్ని నిర్మించాలి.5) ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట వివిధ రంగాల్లో బీసీల అభ్యున్నతి కోసం పాటుపడిన వారి కోసం ఒక అవార్డును ఏర్పాటు చేయాలి. 6)ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట బీసీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ లను అందించాలి.6)బీసీల అభ్యున్నతి కోసం, సామాజిక తెలంగాణ సాధన కోసం బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ అవశ్యకతపై జిల్లా కేంద్రాల్లో అవగాహనా సదస్సులు నిర్వహిస్తాం. 7) ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న బీసీ ఉద్యోగులు, కార్మికులు, కళాకారులు, మేధావులను సమైక్య పరిచే విధంగా సంఘటిత ఉద్యమ రూపకల్పన కోసం నెల రోజుల్లో రోడ్ మ్యాప్ రూపొందిస్తాం.



## దేవరకొండ పట్టణ పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ - మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ :

పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ఎస్పిఆర్ పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ గారు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణం స్వచ్ఛతలో ప్రజల సామూహిక భాగస్వామ్యం అవసరమని మున్సిపాలిటీ ప్రజలు తమ కాలనీలలో పరిశుభ్రతను పాటించాలని తడి, పొడి చెత్తను వేరుచేసి చెత్త తీసుకెళ్లే మునిసిపాలిటీ స్వచ్ఛ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమావత్ సక్కు మున్సిపల్ వార్డు అధికారులు స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసం పల్లి అరుణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు వీరన్న

సికింద్రాబాద్, వార్త మిర్రర్ 21..... తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, జేఏసీ నాయకులు, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఓయూ లో ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, ఓం సాయి రెంటల్స్ రాజేష్,ఓయూ జేఏసీ నాయకులు మాసంపల్లి అరుణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వీరమళ్ళ నర్సింహా మృతి బాధాకరంమాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమాం

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన విరమళ్ళ నర్సింహా మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో నర్సింహా మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహా కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నర్సింహా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బాబా, రమావత్ తులిసిరం, బొడ్డుపల్లి కృష్ణ, ఆఫ్రొజ్,తదితరులు ఉన్నారు.



## సంక్షేమ వసతిగృహాల పనితీరు మెరుగుపడాలి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 21 వార్త మిర్రర్

దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్.వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.గడిచిన మూడేండ్ల నుంచి పదో తరగతి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు.ఆకస్మిక తనిఖీ చేపట్టి ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ లు,ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.



## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 21:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ట్రస్ట్ ఆశ్రమం ఆధ్వర్యంలో దుర్గాదేవి 18వ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని శంకరానంద స్వామీజీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండి 13 వరకు జరిగే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొండ రవి,ముత్యాల చంద్రకాంత్,ఎర్రోళ్ల లింగయ్య, బొమ్మగాని చంద్రయ్య, జనగాం సతీష్, పున్న సాయి,సికీలామెట్ల శశి,మోగదాల ప్రదీప్, అబ్బనగోని ముఖేష్,సికిలమెట్ల,మహేష్,బద్దం సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నేరేడు గోమ్ము సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ :::నేరేడు గొమ్మా మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శనివారం నాడు ఒక ప్రకటనలో కోరారు.మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో కళాశాలలో బోధించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కావాలని పేర్కొన్నారు. పి జి టి తెలుగు01, టీజీటీ, పిజిటి మ్యాస్ 01, పిజిటి సివిక్స్ 01,టిజిటి సోషల్ 01, టీజీటి మ్యాథ్స్ సంబంధిత సబ్జెక్టుల గాను విద్యారత కలిగిన పీజీ బీఈడీ టెట్ కనీస విద్యార్హత కలిగి ఉండాలని వారు తెలిపారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల నియామకాల కోసం 23 సోమవారం లోపు వారి యొక్క దరఖాస్తులను మండల కేంద్రంలోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.



## వందరోజుల పాలన భేష్ ఎమ్మెల్యే పల్లా

విశాఖపట్నం వార్త మిర్రర్

కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవు తోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో ఇది మంచి ప్రభుత్వం పేరుతో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పల్లా పాల్గొని మాట్లాడారు గత ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు నలిగిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అభివృద్ధి సంక్షేమాన్ని పక్కన పెట్టేసారని ఆరోపించారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు సమర్ధవంతంగా పాలన అందిస్తుంటే వైకాపా నాయకులు ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తోందని అన్నారు గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వంలో అటువంటి వాటికి స్వస్తి పలికి పారదర్శకంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు అనంతరం వంద రోజుల పాలన బ్రోచర్ ను ఆవిష్కరించారు కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి,జోనల్ కమిషనర్ శేషాద్రి,కూటమి నేతలు కోన తాతారావు,కరణంరెడ్డి నరసింగ రావు,గడసాల అప్పారావు,తిప్పల రమణారెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,రాజాన రామారావు, బైపిల్లి గాంధీ,రట్టి వాసు,రెయ్యి రత్నం,కృష్ణ,స్వరూపారాణి,సుజాతసింగంపల్లి దేముడు,శ్రీలక్ష్మి తది తరులు పాల్గొన్నారు



## యారాడ బీచ్ లో ప్రమాదం తప్పిన విదేశీ పర్యాటకులకు

విశాఖపట్నం వార్త మిర్రర్ యరాడ బీచ్ లో విదేశీ పర్యాట కులకు తప్పిన ప్రమాదం ఇటలీ దేశానికి చెందిన 8మంది విదేశి యులను సముద్రం లో కొట్టుకు పోతుండగా కాపాడిన కోస్ట్ గార్డ్స్.



## నాసిరకమైన భోజనం పెడుతున్నారని విద్యార్థుల ఫిర్యాదుతో బిసి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను విద్యార్థుల నుంచి ఫిర్యాదు రావడంతో ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విద్యార్థుల బోజనాలను పరిశీలించారు.అనంతరం ఫుడ్ మెనూ పరిశీలించారు. ఆహారంలో నాణ్యత లేకపోవడంతో వార్డెన్ పై సిబ్బందిపై మీ పిల్లలకు ఐతే ఇలాగే పెడతారా అని మండిపడ్డారు.అనంతరం స్టోర్ రూంలో కూరగాయలు నాణ్యత లేకపోవడంతో కాంట్రాక్టర్ కు కాల్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. రీజినల్ కో ఆర్డినేటర్ కు కాల్ చేసి వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలసి మాట్లాడుతూ మీరంతా క్రమశిక్షణతో ఉంటూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేయండంటూ విద్యార్థులకు ఫోన్ నెంబర్ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## చేనేత, పవర్ లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### నల్గొండ కలెక్టర్ సి నారాయణ రెడ్డికి వినతి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....నల్లగొండ జిల్లాలో చేనేత పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారుశనివారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ని కలిసి సమస్యలు వివరించారులి ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ చేనేత, పవర్ లూమ్ కార్మికులకు అంత్యోదయ కార్డులు, ఇవ్వాలని ఇండ్లు లేని పేద కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం ఐదు లక్షలు రాష్ట్ర 500000 మొత్తం 10 లక్షలు ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర, చేనేత బీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. మార్కెట్ లేక పేరుకుపోయిన వస్త్రాల ను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని కోరారు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం,పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ల జిల్లా నాయకులు గంజి నాగరాజు, పసునూరి యోగానందం గంజి బిక్షం సూరపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 30న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

### -సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు.

మందమర్రి సెప్టెంబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో వేతనాల పెంపుకై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30 న నిర్వహించనున్న చలో హైదారాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీసు ముట్టడిని విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు.శనివారం ఏరియాలోని జిఎం కార్యాలయంలో కన్వేయన్స్ డ్రైవర్ల ఆధ్వర్యంలో చలో హైదారాబాద్ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను 2007 నుండి సవరించకపోవడంతో కార్మికుల వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన నెలలోపు కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చిన ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవని మండి పడ్డారు. కనీస వేతనాల జీవోలను సవరించాలని ఈ నెల 30 తారీఖున లేబర్ కమిషనర్ ఆఫీస్ చలో హైదరాబాద్



పిలుపునివ్వడం జరిగిందని దీనిలో భాగంగా ఈనెల 28వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలకు కూడా పిలుపునివ్వడం జరిగిందని కార్మికులు వేతనాల పెంపు కోసం చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు కార్మికులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కన్వెన్షన్ డ్రైవర్లు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా యూత్ ఫర్ సొసైటీ సభ్యులు

మందమర్రి సెప్టెంబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అండగా నిలిచారు.పట్టణంలోని నిరుపేద నిరుపేద కుటుంబానికి చెందిన మూగల పరమేశ్- అనుష దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు.మొదటి నుండే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న క్రమంలో అనారోగ్యం తోడవడంతో మూగల పరమేష్ గత కొద్ది కాలంగా మంచానికే పరిమితమై ఆరోగ్యం క్షీణించడంతో ఇటీవల మృతి చెందారు.ఇంటి పెద్ద దిక్కు చనిపోవడంతో చిన్న వయస్సు గల ముగ్గురు ఆడపిల్లలు వీధిలో పడే పరిస్థితి ఉండగా విషయం తెలిసిన యూత్ ఫర్ సొసైటి సభ్యులు శనివారం బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి బియ్యము,నిత్యవసర సరుకులు అందచేశారు. అంతే కాకుండా బాధిత కుటుంబానికి భవిష్యత్తులో వెన్నంటి ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల వారికి చేయూత నివ్వండి



మందమర్రి సెప్టెంబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి రెక్కాడితే గాని డొక్కాడని చేతివృత్తుల వారి పరిస్థితిని అర్థం చేసుకొని వారికి ఆర్థిక చేయూతనివ్వాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం, టీబీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది డా. రాజలింగు మోతె కోరారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం ఆయన లేఖ రాశారు. తరతరాలుగా బడుగుజీవులు కులవృత్తిపై ఆధారపడి జీవనము కొనసాగిస్తున్నారని, రోజంతా కష్టపడి కులవృత్తి చేసిన కనీసం కడుపునిండా కూడా తినలేని పరిస్థితులవలన నేడు వారు కుల వృత్తులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు కూడా ప్రతి ఒక్కరికి అందడం లేదని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చేతి వృత్తుల వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎలాంటి హామీలు లేకుండానే ప్రభుత్వం అందించే రుణాలు కూడా వారికి దక్కని పరిస్థితులు ఉన్నాయని, చేతివృత్తుల వారి ఆర్థికాభివృద్ధి కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే నిధులతో పాటు, యంత్రాలు, పరికరాలు అందించి వారికి అండగా నిలవాలని లేఖ ద్వారా ముఖ్యమంత్రిని కోరారు.



## మిర్యాలగూడలో భారీ వర్షం పలు ప్రాంతాలు జలమయం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21:-( వార్త మిర్రర్

మిర్యాలగూడ పట్టణం, మండల ప్రాంతంలో శనివారం భారీ వర్షం ఉరుములు, మెరుపులు, పిడుగుపాటు మధ్య కురిసింది. శుక్రవారం వర్షం పడ్డ ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు, బాధ పడ్డారు. శనివారం మధ్యాహ్నం మూడున్నర నుండి 4 గంటల వరకు పడ్డ వర్షంతో రోడ్లపై నీరు నిలిచి పోయాయి. మండల పరిషత్ కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఆర్టీసీ బస్టాండు, బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, షాబునగర్ ప్రాథమిక పాఠశాల అవరణలు అంతా జలమయమైనాయి. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. పట్టణం, మండలంలో సుమారు12 మిలి మీటర్ల వర్షపాతం నమోదైంది.



## ఘనంగా పి ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి మంచిర్యాల శాసనసభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా నాయకుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం పట్టణంలోని మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీమ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన మహా నేత పి ఎస్ ఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ప్రేమ్ సాగర్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు.ఆయన సేవలు రాష్ట్ర మొత్తం విస్తరించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రేవెల్లి శ్రీకాంత్ చెన్నూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వడ్లూరి సునీల్,నాయకులు అనిరుద్, కమలాకర్, అవునురి నాగరాజ్ ,సుధాకర్,రాకేష్, కుమార్,లు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 21: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ఉద్యమం తొలి తరం నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అంగడి బజార్ పద్మశాలి భవన్ లో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు చెందిన కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మంచిర్యాల జిల్లాలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలగాని సుదర్శన్,గౌరవ అధ్యక్షులు కొంపెల్లి రమేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి సామల సత్యనారాయణ, కోశాధికారి గాదాసు శంకరయ్య, మెండే భాస్కర్,ఎనగంటి సత్యనారాయణ,పత్తిపాక రవీందర్,వేముల పోషమల్లు, ఉడుత చెంద్రమొగిలి,లు పాల్గొన్నారు.




## మట్టిలో మాణిక్యానికి ఓయూ డాక్ట రేట్ పట్టా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21... చౌలమద్ది (మారుతి నగర్) గ్రామం, మెట్ పల్లి మండలానికి చెందిన శనిగారపు విజయ్, తండ్రి శనిగారపు బోజన్న. ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగంలో"ఫైనాన్షియల్ ఇంక్ల్యూజన్ ఎమాంగ్ ఎమ్ఎస్ ఎమ్ ఇ.ఎస్ ఇన్ తెలంగాణ - ఎ సెలెక్ట్ స్టడీ ఆఫ్ ఎస్ట్ వైల్ నల్గొండ దిస్టిక్ అనే అంశం పై పరిశోదన చేసినందుకు విజయ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. విజయ్ తల్లి- తండ్రులు కుండలు తయారు చేస్తూ జీవనం కొనసాగించేవారు.ఈ సందర్భంగా విజయ్ మట్లుడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. శ్రీనివాస్, కో సూపర్ వైజర్ ప్రొఫెసర్ యస్. శ్రీనివాస మూర్తిల పర్యవేక్షణలో ఈ పరిశోదిన పూర్తిచేస్తానని నాకు సహకరించిన మా ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని అన్నారు. చౌలమద్ది గ్రామ యువకుడు డాక్టరేట్ పట్టా పొందినందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు. విజయ్ ఇటీవల వెలువడిన గురుగ్రల లెక్చరర్స్ ఫలితాలలో కామర్స్ విభాగంలో జేఎల్ గా ఉద్యోగం సాధించి మోర్తాడ్ జేసీ, ఎంజేపి ఇన్స్టిట్యూషన్స్(ప్రస్తుతం నిజాంబాద్ ధర్మ రం (బి) కొనసాగుతు%శీ%ది) లో విధులు నిర్వర్తిస్తున్నారు.



## కిశోర బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అవంతిపురం కేజీవిబి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సీడీపీఓ ఆర్.మమత మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా కిశోర బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బాగా మానసికంగా చాలా దృఢంగా ఉండాలని, మంచి పౌష్టికాహారం అన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. పోషణ మాసం సందర్భంగా కేజీవీబి పాఠశాలలో పిల్లలకి ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే.మోయిద్ ఆరోగ్య పరీక్షలు శిబిరం నిర్వహించి రక్త హీనతతో బాధపడుతున్న పిల్లల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కి పంపించారు. కార్యక్రమంలో కేజీవీబి ఎస్ ఓ పార్వతి గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, ఏఎన్ఎం శాంత, కెజివిబి ఉపాధ్యాయిని లు, అంగన్వాడి టీచర్ లు అంజమ్మ, మణెమ్మ, అంజలి, సుజిత,ల్యాబ్ టెక్నషియన్ సైదులు, ఆశ రుక్మిణి కిషోర బాలికలు పాల్గొన్నారు